17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 17 జూలై 2024 | పేజీలు 10

## అనధికారిక వెంచర్లో పట్టపగలే ప్లాట్లు విక్రయాలు





అనధికారిక వెంచర్ పై చర్యలకు సంబంధించి అహుడా నుండి జారీ అయిన నోటీస్

కళ్ళ ముందు అక్రమమున్నా తొలగించలేని గుడ్డి పాలన




# 14 గేమ్ ఘరియా!

అది అక్రమం అని తెలుసు..దాన్ని ప్రోత్సహించడం నేరమని తెలుసు. అన్నీ తెలుసు.. అంతా తెలుసు.. అయినా తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లుగా నీతిని మరిచి అవినీతిని ప్రోత్సహిస్తు న్నారు. ఎవరైనా నిజాయితీ అధికారి చర్యలు తీసుకుందామని సాహసిస్తే పైరవీలు, పలుకుబడి ఉందంటూ పరేషాన్ చేస్తున్న ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి కాలనీ పంచాయతీ సర్వే నెంబర్ 14(2) లో దాదాపుగా 7 ఎకరాలలో ఎలాంటి పంచాయితీ అహుడ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి విక్రయాలు జరుపుతున్నారు.

## నేడు ఛార్జ్ షీట్ అంటూ కాపాడేందుకు వెతుకులాటలు

- మొన్నటి వరకు ఉన్నతం గా ఒత్తిళ్లంటూ సాకులు
- అన్నింటికీ కలెక్టర్ నే బాధ్యుడినీ చేస్తున్న సంబంధిత అధికారులు

04

అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ :

ఇదే విషయంపై "నేటి దినపత్రిక సూర్య" ఎంతో సాహసోపేతంగా ఆ అనధికారిక, అక్రమ వెంచర్ ను వెలుగు లోకి తీసుకుని వచ్చి నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టి సారించేలా అహుడా కార్యాలయం నుండి సంబంధిత అక్రమ వెంచర్ దారులకు చర్యల నిమిత్తం నోటీసులు జారీ అయ్యాయి. ఇక్కడి వరకు బాగానే ఉంది.. అయితే



సర్వే నెంబర్ 14 (2)లో అనధికారికం గా ఏర్పాటు చేసిన కాంపౌండ్ వాల్.. లోపల రోడ్లు ..

## నాటిన మొక్కలను మహావృక్షాలుగా
# మార్చేందుకు నిరంతరం శ్రమించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** హరిత అనంత కార్యక్రమం కింద నాటిన మొక్కలను మహావృక్షాలుగా మార్చాలని, ఇందుకోసం నిరం తరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పేర్కొన్నా రు. మంగళవారం సాయంత్రం నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో హరిత అనంత ప్లాంటేషన్ కార్యక్రమం కింద జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హరిత అనంత కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కల పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. నాటిన మొక్కలను నిత్యం సంరక్షించాలని, దత్తత తీసుకున్న వారు ప్రతినిత్యం నీరు పోసి చెట్లను పెరిగి పెద్దయ్యేవరకు కాపాడుకోవాల న్నారు. కళాశాల కాంపౌండ్ వద్ద మొక్కల

మిగతా 2లో




# అమ్మో..టచ్ చేస్తే కటకటాలే!
## వేళకాని వేళలో తప్పుడు నియామకం

### అమ్మో.. ఎంత మోసం ఎంత మోసం...

తాటిని తన్నేవాడు ఉంటే వాడి తలదన్నే వాడుంటాడట అన్నది ఎంత నిజమో గానీ, మోసగాళ్లకే గజ మోసగాళ్లు ఉంటారన్నది ఈ కథనాన్ని కాసింత ఆలకిస్తే అందరికీ అర్థమవుతుంది.

మిగతా 4లో



అడ్డదిడ్డంగా ఉద్యోగం తీసుకున్న నియామక పత్రాలు... స్పష్టంగా అప్పటి కమిషనర్లు ఎవరు అన్నది తెలిపేలా ఆ పత్రాల్లో..

- దొడ్డిదారిలో ప్లానింగ్ విభాగంలోకి చొరబాట్లు
- అడ్డపు ఉద్యోగానికి చల్లా, మూర్తి ఆశీర్వాదం
- ఆ రాముడికి ముడుపులతో అనంత ప్లానింగ్ లో అడ్డంగా తిష్ట
- అనతికాలంలోనే రూ.కోట్లకు పడగలు
- అక్రమ సొమ్ముకు బంధుత్వపు లింకులు
- కొన్నేళ్లుగా అనంత ప్లానింగ్‌లో అంతా తానైనా ఆ ఉద్యోగి
- ఉన్నతంగా ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేసేందుకు సంఘాలు సన్నద్ధం
- రిట్ పిటిషన్ తో దుర్వినియోగమైన ప్రభుత్వ సొమ్ము రికవరీకి అవకాశం



## ఈ విజయంలో మీరందరూ భాగస్వాములే..

- ముందస్తు ప్రణాళికతో వెళితే అన్నింటా విజయాలే..
- తనకు మరో జిల్లాకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు , డీజీపీ కి కృతజ్ఞతలు..
- ఆత్మీయ వీడ్కోలు సభలో.. జిల్లా ఎస్పీ
- సమర్థవంతమైన అధికారికి ఘనమైన వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ యంత్రాంగం...

04



## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
# అధికారులు పని చేయాలి
### మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి : కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో జరిగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాల ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్డిఏ,డ్వామాఅధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ లలిత భాయ్ పాల్గొన్నారు.మండలాల వారిగా జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏ పనులు చేపడుతున్నారో సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మేజర్ పంచాయతీలో ఎలాంటి పనులు చేపడుతున్నారు, క్షేత్రస్థాయిలో పనులు ఏ విధంగా జరుగుతున్నాయో నాకు ప్రతిరోజు నివేదికలు అందజేయాలని డిపిఓను ఆదేశించారు. జిల్లా డిప్యూటీ సీఈవో ఎల్లవేళలా

మిగతా 2లో

## నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మల మురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు మా అన్నయ్య రవీంద్రనాథ్ కల్లమాడి వారి సతీమణి రమాదేవి వారి మనవరాలు చిరంజీవి ఆశ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం మాకెంతో సంతోషంగా ఉందిని ఇవాళ దాదాపు 250 మందికి భోజన సదుపాయం కల్పించమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు, ఓబులపతి, కిష్టప్ప, నబిరసూల్, నల్లప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రాజహంస అపార్ట్మెంట్ వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగర శివారులోని పీవీకే ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న గుత్తి ఆర్ఎస్ కు చెందిన లెస్టర్ రాయ్, యాడికి కి చెందిన భరత్ అనే ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. నగరం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా గుత్తి రోడ్డుకు ద్విచక్ర వాహనంలో లెస్టర్ రాయ్, భరత్, గిరీష్ కుమార్ రెడ్డి అనే ముగ్గురు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా, రాజహంస అపార్ట్మెంట్ వద్ద ఆగి ఉన్న కారును వేగంగా ఢీకొన్న సంఘటనతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లెస్టర్ రాయ్ అనే విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. మరో విద్యార్థి భరత్, గిరీష్ కుమార్ రెడ్డిలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తీవ్రంగా గాయపడిన లెస్టర్ రాయ్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. అతనికి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో మెరుగైన వైద్య చికిత్సలను అందిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి రూరల్ సీఐ నారాయణరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రమాదానికి సంబంధించిన వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రూరల్ మండల పరిధిలోని మనీలా, కృష్ణం రెడ్డి పల్లి గ్రామాల మధ్యలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రుద్రంపేటకు చెందిన అంజి, అభి అనే ఇద్దరు కార్మికులు శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని బత్తలపల్లి మండలం ముష్టురు గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఇంటి టైల్స్ పరిచేందుకు ఉదయం తమ ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. కృష్ణంరెడ్డిపల్లి దాటిన తరువాత ట్రాక్టర్ రివర్స్ చేసుకుంటుండగా గమనించని అంజి ఒక్కసారిగా వేగంగా ఢీకొనగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అంజికి తీవ్ర గాయాలు కాగా అభి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దీంతో గమనించిన స్థానికులు వారి కుటుంబ సభ్యులు వారిని 108 సహాయంతో హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ అంజి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## నాటిన మొక్కలను మహావృక్షాలుగా..

▸▸ మొదటి పేజీ తరువాయి

పెంపకం చేపట్టాలన్నారు. బాధ్యతగా మొక్కలను సంరక్షణ చేయాలని సూచించారు. అనంతరం మొక్కలను సంరక్షిస్తానని అందరి చేత ప్రమాణం చేయించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ నార్పల నుంచి కేశేపల్లి పంచాయతీకి వెళ్లే రోడ్డులో కేశేపల్లి గ్రామం వద్ద రోడ్డు కిరువైపులా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి, ఏపీడి అనురాధ, ఏపీఓ రమేష్, ఎంపీడీవో రాముడు, కళాశాల ప్రిన్సిపల్ ఆర్.డేవిడ్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి..

### ఉప ముఖ్యమంత్రి స్పందించాలి..

### విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం నెల రోజుల్లోపే మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నాయని తక్షణమే వీటిని అరికట్టాలని వీహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెద్దన్న విలేకరులతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా నార్పల మండలములో 8వతరగతి చదువుకుంటున్న విద్యార్థిని అత్యాచారానికి గురైందని, అలాగే నంద్యాల జిల్లాలో 9వతరగతి చదువుకుంటున్న విద్యార్థినిని ముగ్గురు కలిసి గ్యాంగ్ రేప్ చేశారని, ఆదోనిలో ఒక మహిళను ట్రాక్టర్ తో తొక్కించి చంపేశారని, విజయనగరం జిల్లాలో ఆరు సంవత్సరాల పాప ని రేప్ చేసి చంపడం జరిగిందని, ఇలాంటి సంఘటనలు మహిళలపై జరుగుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం చాల దుర్మార్గమని పెద్దన్న అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దీనిపైన స్పందించి మాట్లాడాలని, నిందితులపై కఠినమైన చర్యలు చేపట్టాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు హత్యలు అగత్యాలను హోంశాఖ మంత్రి తక్షణమే స్పందించి అరికట్టాలని భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండ నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధ్యత కుటుంబాలకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు అలా జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఆందోళన కార్యక్రమాలు రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని పెద్దన్న హెచ్చరించారు. సమావేశంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతో పాటు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య ఉపాధ్యక్షులు ఆంజనేయులు మహిళ నాయకురాలు లక్ష్మీదేవి ఈశ్వరమ్మ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు రాముడు దళిత సంఘం నాయకులు జగన్నాథ్ సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.



## జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ ఆత్మీయ ఆలింగణం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నంద్యాలలో నిర్వహించిన బలిజల ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ రామచంద్రయ్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు లలో బలిజ సంఘం ప్రముఖులు నాయకులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరామిరెడ్డిని మంత్రి కందుల దుర్గేష్ ఆత్మీయ ఆలింగణం చేసుకున్నారు. పలువురు బలిజ ప్రముఖులతో కలిసి జయరాం రెడ్డి ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

## అధికారులు పని చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రీ సత్య సాయి జిల్లాలో అందు బాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని 32 మండలాలలో జిల్లా పరిషత్ బడ్జెట్ కింద ఎంతెంత నిధులు కేటాయిస్తున్నారో నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని అందుకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబదిత అధికారులు తదితరులు పాల్గొన్నారు, పంచాయతీరాజ్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్డిఏ,డ్వామా అధికారులు పిపిటి పద్ధతి ద్వారా జిల్లాలో చేపట్టే పలు పనులపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ విజయ్ కుమార్, డిఆర్డిఎపిడి నరసయ్య, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, ఆర్ డబ్ల్యు ఎస్సీఈ మల్లికార్జునప్ప, ప్లాంట్ మేనేజర్ వెంకటప్ప, డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు జన్మనిచ్చిన పెళ్లికాని యువతి

**హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మురడి హనుమాపురం గ్రామానికి చెందిన పెళ్లి కాని యువతి(18ఏళ్లు) మంగళవారం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అదే గ్రామానికి చెందిన ఒక యువకుడితో ప్రేమ వ్యవహారం జరిగి గర్భం దాల్చిన విషయాన్ని తన కుటుంబ సభ్యులకు చెప్పకుండా, మంగళవారం ఉదయం కడుపు నొప్పిస్తుందని తండ్రికి చెప్పడంతో హాస్పిటల్ కి తీసుకుని వచ్చి డాక్టర్లు పరీక్షించి చికిత్స చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. యువతి తండ్రి మరియు గ్రామ పెద్దలు యువకుడి తల్లిదండ్రులతో సంప్రదింపులు చేస్తున్నారని సమాచారం. యువతి తరుపు నుండి ఎటువంటి ఫిర్యాదు రాలేదని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.



## బాక్సింగ్ క్రీడాకారిణి వందనకు ఆర్థిక సహాయం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఈనెల 23, 24, 25 తేదీలలో భూటాన్ దేశంలో జరిగే అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు గ్రామానికి చెందిన వందనకు కార్పొరేటర్ నల్లబోలు శ్రీలక్ష్మి రాయల్, నల్లబోలు మధురై ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, రాయలసీమ బలిజ మహా సంఘం యువజన జిల్లా అధ్యక్షులు, ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్, ఎస్ టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం బెలుగుప్ప మండలంలోని ఎర్రగుడి, శీర్పి మరియు ఆవులెన్న గ్రామ పంచాయతీలలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేప, కానుగ, సుంకేసుల, చింత మొక్కలను 1) బెలుగుప్ప ప్రధాన రహదారి నుండి ఎర్ర గుడి వరకు ( వర్క్ ఐడి నెం.208052) 580 మొక్కలు 2) శీర్పి కొట్టాల నుండి ఎర్రగుడి రోడ్ వరకు 800 మొక్కలు ( వర్క్ ఐడి నెం.208199 ) 3) ఆవులెన్న నుండి కొట్టాల రోడ్డు వరకు 400 మొక్కలు ( వర్క్ ఐడి నెం. 208129 ) అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ నాయకులు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బ రాజు, ఈఓఆర్డి మాధవ రెడ్డి, గ్రామ నాయకులు సునీల్, భూపతి, టెక్నికల్ అసిస్టెంట్స్ సూర్య ప్రకాష్, స్వాతి, అరవింద్, నాగేంద్రప్ప, విజయ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు వన్నూర్ స్వామి, నోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్‌తో ఎంపీడీవో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం టెక్నికల్ అసిస్టెంట్స్‌లతో ఎంపీడీవో సుబ్బరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1) లేబర్ రిపోర్టింగ్ 2) మిని అమృత్ సరోవర్ 3) హార్టికల్చర్ కార్యక్రమాలు 4) ఎస్సీ మరియు ఎస్టీ వేతన దారులకు పూర్తి స్థాయిలో పనులు కల్పించుట 5) ఫారం పాండ్స్ మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, టెక్నికల్ అసిస్టెంట్స్ సూర్య ప్రకాష్, స్వాతి, అరవింద్, నాగేంద్రప్ప, విజయ కుమార్, కంప్యూటరు ఆపరేటర్స్ నిర్మల, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### గ్రామ సచివాలయాలను

## తనిఖీ చేసిన ఎంపీడీవో

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని శీర్పి, గంగవరం మరియు దుద్దెకుంట గ్రామ సచివాలయాలను ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది హాజరు పుస్తకమును ఆధారము చేసుకొని వారి బయో మెట్రిక్ అటెండెన్స్‌లను పరిశీలించిన తర్వాత జీఎస్‌డబ్ల్యుఎస్ శాఖకు సంబంధించిన వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బయో మెట్రిక్ అటెండెన్స్ సకాలంలో వేయాలని, కార్యాలయపు పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ గ్రామ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని పురుగుమందులు

## అమ్మితే ఉపేక్షించేది లేదు

మండల వ్యవసాయ అధికారి శుభకర్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో ఎలాంటి అనుమతులు లేని పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని, ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మండల వ్యవసాయ అధికారి శుభకర్ హెచ్చరించారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర, గౌరీ, విశ్వాస్ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాల్లో తనిఖీలు జరిపి సంబంధిత రికార్డులను పరిశీలించారు. లక్ష్మీ వెంకటేశ్వర ఎరువుల దుకాణంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేని రూ.67,850ల విలువైన పురుగుమందులను అమ్మకుండా నిలుపదల చేశారు. రైతులకు ఎలాంటి నాసిరకం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించకూడదని తెలిపారు. నాణ్యత కల్గిన ఖచ్చితమైన పురుగు మందులను అమ్మాలని సూచించారు. విక్రయాలు జరిపిన ప్రతి వస్తువుకు సంబంధిత రసీదును రైతుకు అందజేయాలని, అలా కాకుండా రైతుల నుంచి ఇలాంటి ఫిర్యాదులు అందినా, దుకాణాల అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు. అన్ని రకాల ఎరువులు, పురుగు మందుల ధరలకు సంబంధించి వివరాలను దుకాణం బయట ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది చిక్కన్న పాల్గొన్నారు.

## జనసేన నాయకులు జక్కిరెడ్డి ఆదినారాయణ జన్మదిన వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన సీనియర్ నాయకులు జక్కిరెడ్డి ఆదినారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ కార్యాలయంలో జక్కిరెడ్డి ఆదినారాయణ పూలమాలలు వేసి శాలవాలు కప్పి సన్మానించారు. జక్కిరెడ్డి ఆదినారాయణ పార్టీకి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రొల్ల భాస్కర్, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా ముగిసిన మొహరం వేడుకలు.. జలధికి వెళ్లిన పీర్లు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలోని ఐదు రోజులుగా మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పీర్ల చావడిలో పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో భాగంగా వన్నూరు స్వామి పీర్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చాయి. సాయంత్రం భక్తులు మొక్కుబడులతో మేళాలు తప్పేట్లతో బెల్లపు పానకాలు చక్కెర చదివింపులు చదివించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మొక్కులు ఉన్నవారు స్వామివారికి వారి సరితూకం చక్కెర చదివించుకోవడం జరిగింది. అనంతరం అగ్నిగుండంలో మొక్కుబడిగా పెద్ద పెద్ద వృక్షాలు, మొద్దులు అగ్నిగుండంలోకి వేసి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం తెల్లవారుజామున పెద్ద సరిగెత్తు వన్నూరు స్వామి, పీర్ల అగ్నిగుండంలోకి ప్రవేశించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తెల్లవారుజామున వన్నూరు స్వామి పీర్లను దర్శించుకున్నారు. సాయంత్రం పీర్ల స్వాములను పురవీధుల గుండా ఊరేగింపుగా వెళుతూ యువకులు తప్పెట్లతో సావు సేన్ దువ్ సేన్ అంటూ ఈలలు వేస్తూ, చిందులు వేస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఎగరడం జరిగింది. అనంతరం సాయంత్రం వన్నూరు స్వామి పీర్లు జలధికి తరలి వెళ్లడంతో వైభవంగా మొహరం వేడుకలు ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను ఘనంగా సన్మానించిన ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగు చలన చిత్ర రంగంలో నందమూరి కుటుంబానికి చెరపలేని ముద్ర. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు నట వారసుడిగా నందమూరి బాలకృష్ణ 1974 తాతమ్మ కల చిత్రంతో అడుగిడి 50 వసంతాలు అగ్ర కథానాయకుడిగా వెలుగొందడం చరిత్ర అని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు పేర్కొన్నారు. ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అనంతపురం జగన్ ఆధ్వర్యంలో బాలయ్య అభిమానులు ఒక బృందంగా ఏర్పడి 50 రోజులపాటు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించాలని సంకల్పించిన నేపథ్యంలో ఆచార్య సుధాకర్ బాబు నందమూరి బాలకృష్ణ ను కలిసి ఘనంగా సన్మానించారు. కళామతల్లి సేవలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ యువతకు ఉపాధి కల్పించడానికి విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాలని ఆచార్య సుధాకర్ బాబు నందమూరి బాలకృష్ణకు విజ్ఞప్తి చేశారు.

## నగరంలో నిర్వహించిన మొహరం వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం , మేజర్ న్యూస్ :** నగరంలోని శాంతినగర్ బోర్డు వద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన మొహర్రం వేడుకలలో అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పాల్గొన్నారు. మొహర్రం పండుగను పురస్కరించుకొని బార్గా హెచిస్తీయ లో నిర్వహించిన కేశ దర్శనం కార్యక్రమానికి ఆయన పాల్గొని హజరత్ హసేన్ హుస్సేన్ స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే మొహర్రం వేడుకలు అత్యంత వైభవంగా కుల మతాలకు అతీతంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందని ఆయన తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో మొహర్రం వేడుకలు కన్నుల పండుగగా శాంతి వాతావరణం లో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇసాక్, కమల్ భూషణ్, వైఎస్ఆర్సిపి నేతలు జావిద్ తదితరులు పాల్గొన్నారు.



## తొలి పండుగ.. తొలి ఏకాదశి ప్రజలకు శుభాన్ని తీసుకొని రావాలి

### అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్ష

#### నియోజకవర్గ ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** హిందువుల పండుగలన్నిటికీ మొదటి పండుగ తొలి ఏకాదశేనని.. ఈ పండుగ ప్రజలందరికీ శుభాన్ని తీసుకుని రావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది పొడవునా ఉండే 24 ఏకాదశుల్లో ఆషాఢ శుక్ల ఏకాదశిని తొలి ఏకాదశిగా పరిగణిస్తారని, 15రోజులకు పండుగలు వస్తుంటాయన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో పర్వదినాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని, అన్ని వృత్తులకు సంబంధించిన వారికి చేతినిండా పని ఉండి అందరి కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఈ ఏడాది మంచి వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.

## భక్తులకు కొంగు బంగారం ముత్యాలమ్మవ్వ

### ప్రత్యేక అలంకరణతో ముత్యాలమ్మవ్వ

### మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు

#### ఆలయ ప్రధాన పూజారి గంగరాజు ని ఘనంగా సన్మానించిన భక్తులు





**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** గుంతకల్ జి. కొట్టాల గ్రామంలోని ముత్యాలమ్మపేటలో కొలువుదీరిన ముత్యాలమ్మవ్వ అమ్మవారి ఆలయంలో మంగళవారం అమ్మవారిని భక్తులు ప్రత్యేకంగా పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ పరిసరాలు కూడా పూలతో అలంకరించడం తో చూపరులను కనువిందు చేసింది. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానపూజారి ముత్యాల గంగరాజు స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి మంగళ హారతి, నైవేద్యం తదితర పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులుఅమ్మవారిని దర్శించు కుని, పూజలు చేసిమొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి గంగరాజు స్వామిని భక్తులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# ఈ విజయంలో మీరందరూ భాగస్వాములే..!!

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** నూతనంగా ఏర్పడిన జిల్లాలో మొట్టమొదటిసారిగా ఎస్పీ బాధ్యతలు స్వీకరించి.. తన ముందు ఎన్నో సవాళ్లు ఉంటాయనుకున్న, అయితే మీ అందరి సహకారం వల్లే అన్ని సవాళ్లను అధిగమించి అన్నింట జిల్లాను ఒక విజయ పతంలో నడిపించామంటే ఇందులో మీరందరూ భాగ్య స్వామిలేనని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి ఐపీఎస్ కొనియాడారు. మంగళవారం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో జిల్లా నుండి బదిలీపై ( పార్వతిపురం) మన్యం జిల్లాకు వెళుతున్న జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ కి, జిల్లా అదనపు ఎస్పీ ఎన్ విష్ణు అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐ లు, ఎస్బి, డిపిఓ ఏ ఆర్ స్పెషల్ పార్టీ, సెబ్ ట్రాన్స్ఫోర్ట్, తదిత అధికారులు , గజమాలలతో దుశ్యాలువులతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ , తాను ఎన్నికల ముందు జిల్లాకు వచ్చాను మొదటి పోస్టింగ్ ఎస్పీ గా కొత్త జిల్లాకు రావడం జరిగిందని, తాను బాధ్యతలు చేపట్టినాటి నుండి హోంగార్డు స్థాయి నుండి ఉన్నతాధికారుల వరకు తనకు బాగా సహకరించడం వల్లే, సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛిన సంఘటన జరగకుండా సమర్థవంతంగా నిర్వహించామని. అంతేకాక జిల్లాలో విఐపి, వీవీఐపీల ప్రోగ్రాములు జరిగినప్పుడు శాంతి భద్రతల విషయంలో ఎటువంటి లోటు పాట్లు జరగకుండా వాటిని విజయవంతం చేయడంలో మీ అందరి కృషి ఎనలేనిది అన్నారు. హోంగార్డ్ నుండి ఉన్నతాధికారుల వరకు, తనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు పోలీసు వ్యవస్థలో ప్రధానంగా ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి పనిలో పూర్తిగా అవగాహన చేసుకున్నప్పుడే అంత విజయం సాధిస్తారని తెలుపుతూ. మీ అందరి సహకారం వల్లే ఈరోజు రాష్ట్రస్థాయిలో అధికారులు వద్ద ఒక మంచి పేరు రావడం జరిగిందని, తనపై మరింత నమ్మకంతో బాధ్యత పెంచే విధంగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు , డిజిపి మరొక జిల్లాకు పనిచేసే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకు నూతనంగా వచ్చే అధికారులకు కూడా సహాయ సహకారాలు అందించి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. అదనపు ఎస్పి ఎన్ విష్ణు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి ఐపిఎస్ బదిలీపై వెళుతున్నారంటే ఎంతో బాధాకరమని , ఒక మంచి అధికార వద్ద పనిచేశామన్న సంతృప్తిని మాకు కలిగించిందని, ఎస్పీ వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అదనపు ఎస్పీ ఎన్ విష్ణు తెలిపారు.

## ఒక సమర్థవంతమైన అధికారి వద్ద పనిచేశాం

జిల్లా పోలీస్ శాఖలో పని చేయాలంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి , అటువంటి వాటిని అన్నిటిని అధిగమించి పనిచేశామంటే జిల్లా ఎస్పీ సహకారం వల్లే సాధ్యమైందని పలువురు డిఎస్పీలు సిఐలు పేర్కొన్నారు. ఎన్నికలు విఐపి, వీఐపీల ప్రోగ్రాములలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించామంటే అది ఎస్పీ గారి సహకారం వల్లే సాధ్యమైంది అన్నారు. ఇలాంటి ఉత్తమమైన అధికారి వద్ద మేము పని చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి ఎస్పీ వద్ద భవిష్యత్తులో పనిచేసే అదృష్టం మాకు మరొకసారి రావాలని పలువురు అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్ విష్ణు , సెబి , సుబ్రహ్మణ్యం, ఏ ఆర్ డి ఎస్ పి జెడ్ విజయ్ కుమార్ , దిశా డిఎస్పి శ్రీనివాసరావు, జిల్లాలోని డిఎస్పీలు, వాసుదేవన్, శ్రీలత, కంజక్షన్ భాజీజాన్ సైదు, శ్రీనివాసులు, ఏవో సుజాత, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సిసి రాఘవేంద్ర,సిఐలు, ఏ ఆర్ ఐ లు,ఆర్ఎస్ఐలు ఎస్సైలు, డిపిఓ ఎస్బి, ఏ ఆర్, సిబ్బంది అందరూ పాల్గొని జిల్లా ఎస్పీ ని గజమాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.

## జూలై 20న మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశం జూలై 20వ తేదీన (శనివారం) జరగనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఏ గౌస్ సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ సాధారణ సమావేశం వివరాలను పంచాయతీ కార్యదర్శి మంగళవారం వెల్లడించారు. జూలై 20వ తేదీన (శనివారం) 11గంటలకు గ్రామ సర్పంచు మీనుగా లలిత అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య, వార్డుల్లో చేపట్టే పలు అభివృద్ధి పనుల పట్ల సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశానికి పంచాయతీ గౌరవ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ కోరుతున్నట్లు తెలిపారు.

# 14లో గేమ్ షురూ!!

▸▸ మొదటి పేజీ తరువాయి

## చర్యలు తీసుకునే ఆ దమ్మున్న అధికారి ఎవరూ?

### 14లో గేమ్ షురూ!



చేతకానప్పుకు మద్దెల దరువు అన్నట్లుగా కళ్ళముందే సాగు భూమికి చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి, ఆ కాంపౌండ్ వాల్ లోపల ఉన్న ఆ ఎకరాల స్థలంలో ఎంచక్కా రోడ్లు వేసి, ప్లాట్లు అమ్మకాలు జరిపేస్తున్నారు. ఇదే విషయంపై ఆ నోటీసు విషయంపై కూడా "మేజర్ న్యూస్" పంచాయతీ కార్యదర్శి నుండి పై స్థాయి అధికారి వరకు ఆరా తీయగా ఇలా సమాధానం ఇస్తున్నారు.. పంచాయతీ కార్యదర్శి ఏమో తానేమి చేయలేను పై అధికారుల ఒత్తిళ్లు అంటాడు. తనను మళ్ళీ సెలవులో వెళ్ళిపో అంటున్నారు అని చెబుతాడు. ఆయన పైనున్న ఈవోఆర్డీకి ఫోన్ చేస్తే తాము నేరుగా చర్యలు తీసుకోలేమని, కళ్ళముందు కనబడుతున్న ఆ అక్రమ కాంపౌండ్ వాల్ నిర్మాణం, రోడ్లు మీరు చెబుతున్నట్లు అక్రమమే అయితే వెంచర్ దారులకు తాము ఎలాంటి ఆస్తి నష్టం నేరుగా చేసే వెసులుబాటు లేదని, అందువల్లే వారిపై న్యాయపరంగానే చర్యలు తీసుకునేందుకు చార్జిషీట్ దాఖలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అయితే ఇందులో ఎంత మొత్తానికి చార్జ్ షీట్ దాఖలు చేశారూ ఆ వివరాలు మొత్తం ఉన్నతాధికారులను అడగాలని చెబుతున్నాడు. ఇదే విషయంపై జిల్లా పంచాయతీ అధికారికి వివరణ కోరగా తాము నేరుగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని, అయితే ఆ అక్రమ వెంచర్ కు చార్జ్ షీట్ వేసినట్లు తనకు తెలియదని ఆ వివరాలు మాత్రం వారిని అడగండి అని చెబుతున్నాడు. అయితే అహుడా అధికారులకు ఈ విషయం ఏమైనా తెలుసా? అని అహుడా వీసీకి ఫోన్ చేయగా తప్పకుండా తమ పరిధిలో ఏమైతే ఉందో ఆ మేరకే తామే చర్యలు తీసుకుంటామని చెబుతున్నాడు. మరి చర్యలు తీసుకునే దమ్మున్న ఆ అధికారీ ఎవరో అన్నది మాత్రం అంతు పట్టడం లేదు. ఇదిలా ఉంటే ఈ వెంచర్ ఏర్పాటుచేసిన వారు పక్కా వైసీపీ దిగువ శ్రేణి నాయకులు అని తెలిసింది. అయితే ప్రస్తుతం వీరు ఆ ప్రజా ప్రతినిధికి ఇంత... ఈ


ప్రజాప్రతినిధికి అంతా ముడుపుల రూపేణా స్థానిక టిడిపి నాయకులతో సన్నిహితంగా ఉంటూ రూ, కోట్లలోనే చెల్లించామని, ఇక తమ జోలికి ఎవరూ రారని, అంతో ఇంతో నిజాయితీగా పేరున ఆ కార్యదర్శి లక్ష్మీనారాయణ కూడా మళ్లీ సెలవు పెట్టి వెళ్లిపోయేలా చేస్తున్నామంటూ ప్రగల్బాలు ఆ అక్రమ వెంచర్ దారులు పలుకుతూ ఉండడం ఇక్కడి కొసమెరుపు. ఇది ఇలా ఉంటే...

## ఫలం వారికి.. పాపం జిల్లా కలెక్టర్‌కా?

కళ్ళ ముందు అక్రమం ఉన్న తొలగించలేని గుడ్డి పాలనను ప్రశ్నిస్తున్న మేజర్ న్యూస్ పై నిందారోపణలు దేవుడికి ఏరుక సాక్షాత్ జిల్లా కలెక్టర్ నే ఈ మొత్తం వ్యవహారానికి బాధ్యుణ్ని చేస్తూ సంబంధిత అధికారులు అందరూ ఆయన పైనే నెట్టివేసి తప్పించుకోవడం చూస్తే ఫలం ఒకరికి పాపం మరొకరికా? అన్నట్లుగా స్పష్టంగా గోచరిస్తుంది. "మేజర్ న్యూస్"పక్కా ఆధారాలతో ఈ సర్వే నెంబర్ 14 కు సంబంధించి అక్రమ వెంచను అందరికీ తెలిసేలా రాస్తూ అహుడా నుండి కూడా చర్యలకు సంబంధించి నోటీసు పంపేలా చేసింది. అయితే ఓ రెండక్షరాల పత్రిక, సున్నాతో ఉన్న నాలుగు అక్షరాల పత్రిక తమ పత్రికలో వచ్చిన సమాచారాన్ని కాపీ కొడుతూ తామే మొదట రాశామని చెబుతూ ఉండడం మహా విడ్డురంగా ఉంది. స్పష్టంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఈ సర్వే నంబర్ 14 కు సంబంధించి ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారి మాత్రం ఎవరు చెప్పినా తమకు డబ్బులు చెల్లిస్తే చాలు ఏదైనా రిజిస్ట్రేషన్ చేస్తామని బాహటంగా చెబుతూ చేస్తూ ఉండడం విశేషం. నిజాయితీ అధికారిగా పేరు ఉన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఈ విషయంపై చొరవ చూపి ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అక్రమ వెంచర్ నుండి ప్రభుత్వానికి రావాల్సిన పన్ను, ఆ వెంచర్లో వదలాల్సిన పబ్లిక్ స్థలాన్ని వదిలేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అమ్మో...టచ్ చేస్తే కటకటాలే..!!

**అనంతపురం పురపాలక, మేజర్ న్యూస్ :** అది కూడా వేళ కానీ వేళలో ఈ తప్పుడు నియామకం. ఆ నియామకాన్ని ప్రోత్సహించింది ఆషామాషి వ్యక్తులు కాదు. ఆ ప్రభుత్వ శాఖలో కింది సిబ్బంది అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన వారే ఓ మహిళ కోసం అడ్డంగా నిబంధనలు అతిక్రమించారు. ఒకవైపు తల్లి తండ్రి చనిపోయిన సంతానానికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగం తెచ్చుకునేందుకు నానా ఇబ్బందులు పడుతుంటే. అన్నీ ఉన్నా అన్ని రకాలుగా ఉన్నా తండ్రి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నా ఇది కారుణ్య నియామకం కాదు, పెద్ద దిక్కుకు లేని రోగాన్ని ( మతిస్థిమితం, ఆంగ్లంలో చెప్పాలంటే మెంటల్) ఉన్నట్లుగా సృష్టించి ఏపీలోనే ఎక్కడా లేనివిధంగా, జరగని నియామకాన్ని జరిపించి బీజం వేశాడు అప్పటి నగరపాలక మున్సిపల్ కమిషనర్. ఈ నియామకమే అక్రమం అలాంటిది అప్పట్లోనే ఆమెకు టిపిబిఓగా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించి తప్పు చేశాడు. ఆమె సైతం ఎంత ధైర్యంగా భవన నిర్మాణ అనుమతులకు డిజిటల్ సంతకాలు కూడా పెట్టింది. అవన్నీ మరో కథనంలో వివరిస్తాం. అలాంటిది వేళ కాని వేళలో జరిగిన ఈ నియామకమే తప్పని చెబుతుంటే. జూనియర్ గా అడ్డంగా ఉద్యోగంలోకి ప్రవేశించిన ఈమెకు మన మరో కమిషనర్ , ప్రస్తుతం మున్సిపల్ ఆర్డీ, జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగంలోకి అడ్డంగా ప్రవేశించిన ఈమెను టిపిబిఓగా నియమించాలని టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ అప్పట్లో రాముడుకు సిఫార్సు చేయడం, ఆ ఉన్నత అధికారి సైతం అంతే స్థాయిలో ప్రలోభాలకు గురి చేయడంతో తప్పని తెలిసినా ఆ..ఎందుకోసం తప్పుదు అని భావించాడో ఏమోగానీ ఎంతో మంది సచివాలయ ఉద్యోగులు అది కూడా బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ చేసిన వారు ఉన్నప్పటికీ ఈమెను మాత్రం బీటెక్ ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ చదివిందని ప్రత్యేకంగా స్పెషల్ కేసు అంటూ పరిగణలోకి తీసుకొని మరి ప్లానింగ్ విభాగంలోకి పంపడంపై బహిరంగ విమర్శలు వెల్లువెత్తాయి. అయినా మేమింతే మాపై చర్యలు తీసుకునేది ఎవరు? ఈ మొత్తం వ్యవహారం విషయాన్ని బయటపెట్టినప్పుడు చూద్దాం అన్నట్లుగా ఎవరికి వారు ఆ స్థాయి అధికారులు అడ్డంగా ఆ మహిళకు పెద్దపీట వేశారు.



అడ్డదిడ్డంగా టిపిబిఓ ఉద్యోగం తీసుకున్న నియామక పత్రాలు...

## అసలు ఎవరా మహిళ? ఏంది కథ?

ఒకసారి మేజర్ న్యూస్ పాఠకులకు ఉన్నతాధికారులకు అర్థమయ్యేలా వివరించే ప్రయత్నం... అనంతపురం నగరపాలక టౌన్ ప్లానింగ్ విభాగంలో సున్నా తో కలిగిన మూడు అక్షరాల పేరు గల అధికారిణి ఉంది. ఈమెను జీవో ఎంఎస్ నెంబర్ 568, 346 ఎంఏ అండ్ యుడి డిపార్ట్మెంట్ 23-05-1981, 20-7-2013 ప్రకారం ఎల్ ఆర్ ఆర్సి నెంబర్ 1043/2015/C1 తేదీ 24-6-2019న నగరపాలక వారు ఈమెను ప్లానింగ్ విభాగంలోకి మార్చాలని తెలిపిన ఒప్పందం మేరకు 07-10-2021న టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దిశగా మార్పులు చేసినట్లు అప్పటి ప్లానింగ్ డైరెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేవాల మేరకు 8-10-2021 ఒక్క రోజు తేడాలోనే టీపీబీఓగా మారిపోయింది. అది కూడా ఏపీలోనే ఎక్కడ లేని విధంగా ఈ నియమకాన్ని వారు ప్రోత్సహించారు. అది కూడా బిల్డింగ్ ఆఫీసర్, బిల్డింగ్ ఆఫీసర్ అంటున్నారు.. అది కాదండి బాబు బిల్డింగ్ ట్రేసర్/ ఓవర్సార్ ఇది పూర్తిగా ప్లానింగ్ సబర్డినేట్ రూల్స్ కు విరుద్ధం అని తెలిసింది.

## ఎలా.. మళ్లీ పదోన్నతికి ప్రయత్నాలా?

ప్రభుత్వ శాఖల్లో టెక్నికల్ ఉద్యోగం పొందాలంటే కచ్చితంగా ప్రభుత్వ నిబంధనల మేరకు కాంపిటీటివ్ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. అలాంటివి ఏమీ లేకుండానే అడ్డదిడ్డమైన ఉద్యోగంతో మళ్లీ ఇప్పుడు టిపిఎస్‌గా పదోన్నతి పొందేందు కు ఆ మహిళా అధికారిని ప్రయత్నాలు చేస్తున్నదని తెలిసింది. అది ఎలా సాధ్యం అబ్బా!! అని ఎందరో సచివాలయంలో పనిచేసే ప్లానర్స్ తలలు పట్టుకుంటున్నారు. వాస్తవానికి సచివాలయంలో పనిచేసే ప్లానర్స్ అందరూ కాంపిటీటివ్ ఎగ్జామ్ లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందిన వారే. నిజంగా చెప్పాలంటే వీరంతా ఒక్కొక్కరు ఒక్కొక్క టిపిబీవో, ఒకవేళ టీపీఎస్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా పదోన్నతి పొందాలంటే క్రమశిక్షా సంఖ్య మేరకు ప్లానర్స్ అందరికీ పదోన్నతి వచ్చిన తర్వాతే ఆ మహిళా అధికారికి సున్నా తో కలుపుకొని మూడు అక్షరాలు పేరు గల ఆమెకు పదోన్నతి ఇవ్వాలి. అన్ని సవాలక్ష నిబంధనలు ఉన్నప్పటికీ మళ్లీ వాటి అన్నింటిని తుంగలో తొక్కి నిజమైన అర్హులకు అన్యాయం చేసేలా ఆ అడ్డదిడ్డపు అధికారి పదోన్నతి కోసం ప్రయత్నాలు చేయడం, ఇంతాచేస్తున్న ఉన్నతంగా జిల్లా అధికారులు, ఐఏఎస్ లు సైతం మౌనంగా చూస్తూ ఉండడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత అధికారులు **"మేజర్ న్యూస్"** మేజర్ గా రెండు కథనాలు ప్రచురిం చినా మౌనంగా ఉండడం పై పలు ప్రజా ఉద్యమ నేపథ్యం కలిగిన సంఘాలు ఏపీ ప్రిన్సిపల్ సెక్రెటరీకీ ఈ అధికారిణి వ్యవహారంపై ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతూనే, న్యాయస్థానంలో రిట్ ఆఫ్ మ్యాండమస్ వేసేందుకు శ్రీకారం చుట్టారని తెలిసింది. అదే జరిగితే ఇన్నేళ్లు అక్రమం గా తీసుకున్న జీతంతో పాటు అమ్మో.. ఆ అధికారిణికి, ఆమెకు సహకరించిన ఉన్నత అధికారులకు కటకటాలు కూడా తప్పవా? అని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో కథనంలో ఇందులోని లోగోట్టు ఆ మెంటల్ సర్టిఫికెట్?, మున్సిపల్ కార్యాలయంలో ఆ పెద్దాయన ఆ ఉద్యోగిని తండ్రి స్మోకింగ్ చేస్తూ తచ్చాడిన ఛాయాచిత్రాలు వీడియోలను, బంధుత్వ లింకుల పేరుతో ఆ ఉద్యోగిని కుటుంబీకులు సంపాదించిన ఆస్తులను కూడా బహిర్గతం చేస్తామని ఇందుమూలంగా పాఠకులకు తెలియజేస్తున్నాం.



## మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోకుండా అప్రమత్తంగా ఉండాలి

### – నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో మురుగు కాలువల్లో వ్యర్థాలు ఎక్కడా నిలబడకుండా పారిశుధ్య అధికారులు, సిబ్బంది ప్రతిరోజు జాగ్రత్తగా వ్యవహరించాలని మేయర్ వసీం ఆదేశించారు. అనంతపురం నగరంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద పవిత్ర హైపర్ మార్ట్ సమీపంలో డ్రైనేజీలో నీరు సక్రమంగా వెళ్లకుండా దుర్వాసన వస్తుందని రాంనగర్ లోని పలు ప్రాంతాల ప్రజలు తెలియజేయడంతో మేయర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. మురుగునీరు వెళ్లకుండా ఆగిపోవడంతో వెంటనే అడ్డంగా ఉన్న వ్యర్థాలను తొలగించాలని పారిశుద్ధ్యం అధికారులకు ఆదేశించారు. అధికారులు జెసిబి ని తీసుకొచ్చి రోడ్డు కొంత భాగాన్ని తొలగించి అడ్డంగా ఉన్నటువంటి పలు రకాల వ్యక్తాలను తొలగించారన్నారు . వర్షాకాలం కావడంతో నగరంలోని డ్రైనేజీల్లో నీ రు నిలబడితే వర్షం వచ్చే సమయాల్లో ఆ నీరంతా లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ఎక్కడ చెత్తాచెదారం అడ్డుపడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కొండ్రెడ్డి ప్రకాశ్ రెడ్డి, నాగార్జున రెడ్డి, ఎమ్హెచ్ఓ విష్ణుమూర్తి, పా రిశుద్ధ సిబ్బంది, పాల్గొన్నారు.

## త్యాగనిరతికి, సహనానికి మొహరం ప్రతీక..

### – ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలకు మొహర్రం శుభాకాంక్షలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : త్యాగనిరతికి, సహనానికి మొహర్రం ప్రతీక అని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు పాటించే మొహర్రం త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా మొహర్రం జరుపుకుంటారన్నారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీకగా పేర్కొన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రం అని పేర్కొన్నారు. ఈ పవిత్ర సంతాప దినాలు మత సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయన్నారు. ధర్మ పరిరక్షణ కోసం సమాజానికి అండగా నిలిచేందుకు హుస్సేన్ త్యాగస్ఫూర్తిని అందుకుందామని పిలుపునిచ్చారు. ముస్లింలు, హిందువులూ కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు ప్రజల మధ్య సఖ్యతను, ఐక్యతను తెలియజేస్తుందన్నారు. ప్రజలంతా పోలీసు వారు సూచించిన నిబంధనల మేరకు శాంతియుత వాతావరణంలో మొహర్రం జరుపుకుందామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## మొక్కలను పెంచుతాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కురుగుంట పంచాయితీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిడిపి, ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు.రమణ, టిడిపి మాజీ మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, కురుగుంట నారాయణస్వామి తదితరులు మొక్కలు నాటి నీరు పోశారు.వారు మాట్లాడుతూ హరిత అనంత పిలుపులో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట్రాముడు, ధర్మేంద్ర, కుంట నాగరాజు ,ఓబులేసు ,కొల్లప్ప , పంచాయితీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపీ హంస కనేకల్లు తాలూకా కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ కనేకల్లు తాలూకా కార్యవర్గ ఎన్నికలు మంగళవారము కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సీ )హాస్పిటల్ నందు నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా కన్వీనర్ కోకిల చాముండేశ్వరి గారి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎండి షఫీ ఎన్నికల పరిశీలకులగా వ్యవహరించారు. కృష్ణమూర్తి మరియు . తిప్పే రుద్రమ్మ ఎన్నికల అధికారులు గా వ్యవహరించారు. జిల్లా కన్వీనర్ ఈ ఎన్నికలను నిర్వహించారు. కనేకల్ తాలూకా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రసిడెంట్ గా రత్నకుమారి హెల్త్ సూపర్వైజర్ (ఎఫ్) ఎర్రగుంట పీ హెచ్ సీ అసోసియేట్ ప్రసిడెంట్ పి సుజాత, వైస్ ప్రసిడెంట్లు శ్రీనివాసులు గరుడ చేడు పి.హెచ్.సి తాలూకాసెక్రటరీ గా మారుతి శివరాం ఫార్మసిస్ట్ గరుడచేడు పీహెచ్సీ ట్రెజరర్ గా సిద్దేశ్వరి స్టాఫ్ నర్స్ కనేకల్లు సిహెచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు గా శ్యామల స్టాఫ్ నర్స్ కనేకల్లు సిహెచ్ . ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




హంస కన్వీనర్లు మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖా ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం అందరూ ఏకమవ్వాలన్నారు. సంఘావిష్కరణ నుండి తోడుగా నిలుస్తున్న వైద్యారోగ్య ఉద్యోగులు, నిజాయితీపరులు ఉద్యోగుల డిమాండ్ల సాధనలో నిర్విరామంగా సేవలందించగలిగిన వారికి మాత్రమే కార్యవర్గంలో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో వైద్య సిబ్బంది సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వైద్య ఉద్యోగులకు అండగా ఏపీ హంస రాష్ట్ర, జిల్లా, తాలూకా కార్యవర్గాలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ మధ్యకాలంలో వాట్సాప్ లోను మరియు వీడియోలు అప్లోడ్ చేసి ఏపీ హంస అసోసియేషన్ కించపరిచే విధంగా కొంతమంది పెద్దలు మాట్లాడుతూ ఉన్నారు దయచేసి మెడికల్ డిపార్ట్మెంట్ దరిదాపుగా 50 సంవత్సరాల నుంచి అనేక కష్టాలు ఓర్చుకొని ప్రభుత్వంతో చర్చలు జరపడానికి ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించి మొత్తం మెడికల్ డిపార్ట్మెంట్ పరంగా రికగ్నిషన్ తీసుకొని వచ్చి వైద్యశాఖ కుటుంబానికి మంచిచేసే క్రమంలో కష్టాలు తీరిపోయి మంచి రోజులు వచ్చిన ఈ తరుణంలో లేనిపోని అపోహలకు పోయి వ్యవస్థను కించపరచకూడదని కోరుకుంటూ అందరి సహకారంతో ముందుకెళ్తున్న ఏపీ హంస ఎల్లవేళలా అండగా ఉంటుందని రాష్ట్ర నాయకత్వం ,జిల్లా నాయకత్వం, తాలూకా నాయకత్వం ద్వారా సమస్యల పరిష్కారం జరుగుతాయని ఈ సభాముకంగా తెలయ పరిచారు.

## పుట్టపర్తి చేరుకున్న మహారాష్ట్ర సాయి భక్తులు..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆనవాయితీగా గత 30 సంవత్సరాలు నుండి ఆషాడ ఏకాదశి ఉత్సవాలను పుట్టపర్తి లోని శ్రీ సత్యసాయి సన్నిధిలో నిర్వహించడం కోసం మహారాష్ట్ర నుండి 2500 మంది భక్తులు దిండి యాత్రలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం పుట్టపర్తి చేరుకున్నారు. మహారాష్ట్ర లో ఆ రాష్ట్ర రైతులు పాండురంగని దైవ సన్నిధి అయిన పుండరీపురానికి ఈ ఆషాడ ఏకాదశి రోజున లక్షలాది మంది తరలి వెళతారు. అదే రీతిలో సత్యసాయి భక్తులు సత్యసాయిలో పాండురంగడు కొలువై ఉన్నాడని దిండి యాత్ర చేపట్టి పుట్టపర్తికి వచ్చినట్లు భక్తుల విశ్వాసం. వారు మహారాష్ట్ర నుండి నేరుగా ధర్మవరం రైల్వే స్టేషన్ చేరుకుని అక్కడ నుండి పాదయాత్ర చేసుకుంటూ శ్రీ సత్య సాయి భజన సంకీర్తనలను ఆలపిస్తూ రెండు రోజులు పాటు ధర్మవరం రైల్వే స్టేషన్ నుండి పాదయాత్ర చేసి పుట్టపర్తి చేరుకున్నారు. వారికి శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు అన్ని సౌకర్యాలను కల్పించారు. ఈ బృందం సత్యసాయి సన్నిధిలో రెండు రోజులు పాటు భజనలు, సంకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు,



నిర్వహించనున్నారు. సోమవారం ధర్మవరం నుండి కొత్తచెరువు చేరుకుని, అక్కడనుండి మంగళవారం ఉదయం సత్య సాయి సంకీర్తనలు భజన పాటలతో పాదయాత్ర చేసుకుంటూ పుట్టపర్తి చేరుకున్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "హరిత అనంత" మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా చైర్ పర్సన్ , కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు, అనంతరం జిల్లా ప్రజా పరిషత్ అధికారులతో హరిత అనంత ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గత కరోనా కష్ట సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి ఆక్సిజన్ కొనుకునే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఇలాంటి పరిస్థితులను అధిగమించి, భవిష్యత్తులో భాద్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే, ప్రకృతిని కాపాడటమే కాకుండా మన ప్రాణాలను కాపాడుకున్న వాళ్లము అవుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి వైఖోం నిదియా దేవి ,అనంతపురము డి.యల్.డి.ఓ ఓబులమ్మ , అధికారులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కంప చెట్లు తొలగింపు..



కదిరి, మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో ఉన్న జడలయ్య మఠం కు వెళ్లే దారిలో విపరీతం గా ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు అవార్డు మాజీ కౌన్సిలర్ హనుమంతు దగ్గరుండి మున్సిపల్ యంత్రాంగం ద్వారా కంపచెట్లను తొలగింప చేశారు. కంపచెట్లు పెరిగిన కారణంగా విష పురుగులు వస్తున్నా యని ఆ ప్రాంత ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు. వెంటనే మున్సిపల్ సిబ్బంది ద్వారా తొలగింప చేయాలని ఆదేశించడంతో మంగళవారం తొలగింప చేసినట్లు మాజీ కౌన్సిలర్ తెలిపారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా : ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి



**-పట్టణంలో పర్యటించిన తాడిపత్రి ఎమ్మెల్యే**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో సమస్యలపై దృష్టి సారించడానికి ప్రతిరోజు ప్రజల్లో కి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి వెళు _న్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలో అంబేద్కర్ నగర్, హరిజనవాడ, బస్టాండ్ సర్కిల్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్థానిక ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఎదుర్కొన్నట్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.పట్టణవ్యాప్తంగా డ్రైనేజీ సమస్య పలు చోట్ల ఉందన్నారు. సమస్యను తొందర్లోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## వారపు సంత వేలం..
## గ్రామపంచాయతీకి పెరిగిన ఆదాయం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో వారపు కూరగాయల మార్కెట్ కోసం ఈఓఆర్డి సుధాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి బాబురావు, సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఉపసర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటల్లో గోరంట్ల గ్రామపంచాయతీకి రూ.22లక్షల3వేలు ఆదాయం వచ్చింది. నాలుగో వార్డులో నిర్వహిస్తున్న వారపు సంతకు 2025 మార్చి 31 వ తేదీ వరకు సుంకం వసూలు కోసం వేలంపాటలు నిర్వహించారు. దీంతో 16 మంది డీడీలు తీసి వేలం పాటలో పాల్గొన్నారు. అయితే గోరంట్ల పట్టణానికి చెందిన నాగరాజు 22లక్షల మూడు వేల రూపాయలకు దక్కించుకున్నాడు. గత ఏడాది 12 నెలలకు 33 లక్షల 60 వేల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం 8 నెలలకు మాత్రమే గడువు వుండటంతో రూ.22లక్షల మూడు వేల రూపాయలకు చేరింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో 'బేటీ బచావో - బేటీ పడావో'



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి నాగ మల్లేశ్వరి ఆదేశాల మేరకు గోరంట్ల మండలం లోని గోరంట్ల-5 అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత అధ్యతన భేటీ బచావో- భేటీ పడావో కమ్యూనిటీ లెవెల్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ డిస్ట్రిక్ట్ కౌన్సిలర్ శివలత, అవుట్ రిచ్ వర్కర్ లక్ష్మి ప్రసన్న హాజరయ్యారు. బాల్యవివాహాలను గురించి, బాలల హక్కుల గురించి బాలల చట్టాలపై వివరించి, వాటి నుండి వచ్చే అనర్థాలను వివరిస్తూ లబ్దిదారులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగమణి, మంజుల లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎరువులు, పురుగుమందులు ఏ డి ఏ ఏం. రవి, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ దుకాణాలు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా శ్రీ లక్ష్మి ఫర్టిలైజర్ , అగర్జా అగ్రో ఏజెన్సీ, మణిఖండన్ ఫార్మ్ ప్రొడక్ట్స్ ఈ తనిఖీలో ప్రిన్సిపుల్ సర్టిఫికేట్ చూపించకపోవడం, భౌతిక నిల్వలలో స్టాక్ వ్యత్యాసాలను మరియు స్టాక్ బోర్డు %డ% రిజిస్టర్ లను సరిగా నిర్వర్తించక పోవడం గుర్తించడం జరిగినది. అందుకు గాను అందులకు 75.3 లీటర్స్ పేష్టిసిడ్స్ అండ్ వీడిసిడ్స్ ఆర్ఎస్. 1,02,520 విలువ గల స్టాక్ నకు స్టాప్ సెల నోటీసులు ఇవ్వడం జరిగినది అని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు.

## అంగవైకల్య నివారణ, వైద్య పునరావాస శిబిరం..

**- డిపిఎమ్ఓ సత్యనారాయణ..**



**కూడేరు, మేజర్ న్యూస్** కూడేరు మండల పరిధిలోని లేప్రోసి కాలనీ బ్రహ్మానపల్లి పి. హెచ్. చి. కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ పి. క్రిష్ణసౌమ్యరెడ్డి ఆధ్యర్యంలో మంగళవారం లేప్రోసి కాలనీ యందు మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు పూత మందు బ్యాండాజ్ క్లాత్ మైనర్ ట్రీట్మెంట్ ఇచ్చారు. లెప్రోసి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి పి ఎం ఓ సత్యనారాయణ, జిల్లా వైద్య సిబ్బంది, సూపర్వైజర్ రవీంద్ర, ఎం ఎల్ హెచ్ పి చంద్రకళ, ఏఎన్ఎం భాను, ఆశలు పెద్దక్క తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్ల సంరక్షణ సామాజిక బాధ్యత..

**- సర్పంచ్ మీనుగా లలితమ్మ**



**కూడేరు మేజర్ న్యూస్** చెట్ల సంరక్షణ సామాజిక బాధ్యత అని కూడేరు పంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనలతో పంచాయతీ పరిధిలోని అన్ని కార్యాలయాలు పాఠశాలల్లో మొక్కలు నాటుదాం అన్నారు.కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ, అంగన్వాడి టీచర్లు రమాదేవి నాగవేణి ఉపకేంద్రం ఆశాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతులు దరఖాస్తు చేసుకోండి

**- మండల వ్యవసాయ అధికారిని భారతి**



**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కౌలు రైతులు సంబ ధిత రైతు సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిని భారతి తెలిపారు . మంగళవారం తహసిల్దార్ కార్యా లయంలో తాసిల్దార్ రవి కుమార్ ఆధ్వ ర్యంలో వి.ఆర్.ఓ, రైతుసేవా సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏ.వో భారతి మాట్లాడుతూ పై అధికారులు అదేశా లు మేరకు సిసీఆర్. సీ కార్డులను మంజూరు చేస్తున్నామని, రైతులు రైతు సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల న్నారు.వి.ఆర్.ఓ పరిశీలించి కార్డులను మంజూరు చేస్తారన్నా రు. సిసియర్ కార్డులవలన పంటపెట్టిన కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పంటనష్ట పరిహారం,పంటల బీమా, ప్రభుత్వం ద్వారా సబ్సిడి విత్తనాలు,ఎరువుల, పంటరుణాలు, ప్రభుత్వం ద్వారా అందే పథకాలు రైతులకు వర్తిస్తాయ న్నారు. రైతులు ఈ అవకాశం సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇసుకను ఇల్లు నిర్మించుకునే వారు మాత్రమే అర్హులు

**-అమ్మేవారు తరలిస్తే చర్యలు.. ఎస్సై**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నూతన ఇసుక ప్రభుత్వం నూతన ఇసుక పాలసీ విధానం తీసుకొచ్చిం దని మండలంలో అన్ని గ్రామాల ప్రజలు ఇల్లు నిర్మించుకుంటున్న వారు మాత్రమే ఇసుక పాలసీకి అర్హులని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. మంగళవారం ఎస్సై రమేష్ బాబు మీడియాతో మాట్లా డుతూ మండల వ్యాప్తంగా ఎవరైనా ఇసుకను డంపు చేసుకొని దళారి వ్యాపారం చేస్తే వారికిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రెండు లక్షలు అపరాధ రుసుము సైతం విధిస్తామని హెచ్చరిం చారు. ఇసుక అవసరం లేని వ్యక్తులు వ్యా పారం చేసే వారికి తరలించిన ట్రాక్టర్ 20వేల వరకు జరిమాన విధిస్తామని హెచ్చరించారు. అలాగే ఇసుక అవసరం లేని వ్యక్తులు దళారీలకు టిప్పర్ ద్వారా తరలించి పట్టుబడితే న్న లక్ష రూపాయల వరకు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు. మండలంలో ఇసుక అవసరమైన అర్హులు మాత్రమే తీసుకెళ్లాలని, తమ తనిఖీలలో పట్టుబడిన వారిపై కఠినంగా చర్యలు చేపడుతా మని ఎస్సై హెచ్చరించారు.

## కుష్టువ్యాధిపై అవగాహన



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారిని అలైఖ్య ఆధ్వర్యంలో మంగళ వారం సిబ్బందికి కుష్టువ్యాధి పై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, వాటి నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, పాటించవలసిన నియమాలు పై సిబ్బం దికి అవగాహన కల్పిం చారు. ప్రత్యేక కార్య క్రమంలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వ హించి వ్యాధి గుర్తింపు చర్యలు చేపట్టా లని తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్ర మంలో సీఎచ్ వో రామచంద్రా రెడ్డి, పీ.ఎచ్.యన్ భారతి, సూపర్ వైజర్లు సుధాకర్, రెడ్డెమ్మ, ఎమ్.ఎల్.పీ.ఎచ్ వోలు, ఏ.యన్.యం సరస్వతి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**– రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన న్యాయవాదులు**



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన న్యాయవాది రామస్వామి నాయు డు ఆఫీసులో కి వెళ్లి వెళ్లి దాడి చేశార న్నారు. అదే రోజు కేస్‌ను నమోదు చేయడం జరిగింది. కానీ వారిని ఇంత వరకు అరెస్ట్ చేయకపోగా,తిరిగి పిర్యాది ఇచ్చిన వారి పైనే కేస్ నమోదు చేయడం జరిగిందని, వెంటనే వారిని అరెస్టు చేయాలని మంగళవారం పట్టణంలోని కోర్టు సమీపంలో రామస్వామి నాయుడు తో పాటు పలువురు న్యాయ వాదులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. న్యాయవాదిపై దాడి జరిగితే ఇంత వరకు దోషులను కోర్ట్ పంప కపోతే ఇక సామా న్యుని పరిస్థితి ఏమిటని న్యాయవా దులు ప్రశ్నించారు. అంతేకాకుండా సదర వ్యక్తి పట్టణంతోపాటు పోలీస్ స్టేషన్ దగ్గర యధేచ్ఛగా తిరుగుతు న్నట్లు తెలిపారు. దానికి పాల్పడిన వారిపై ఇప్పటికే కేసులు సైతం ఉన్నట్లు తెలిపారు. ప్రధాన వ్యక్తి పై 11 కేసులు ఉన్నాయని ఆరోపిం చారు. రిలే నిరాహార దీక్షకు మొదటి రోజు వివిధ సంఘాలు మద్ద తు ప్రకటించడం జరిగింది.బార్ అసో సియేషన్ ప్రెసిడెంట్ నాగేంద్ర రెడ్డి,రమేష్ నాయుడు, సురేంద్ర, ప్రభాకర్‌రెడ్డి, అసోసి యేషన్ సభ్యులు, కె ఎస్ ప్రభాకర్ రెడ్డి, ఎన్. సత్యనారయణ గుప్తా, పి.రవీంద్రబాబు, ఎల్. లోకేశ్వర రెడ్డి, పిసి భైరవ ప్రసాద్, పీవీ శివప్రసాద్, చౌడప్ప, అంబటి శివప్ర సాద్, దశరథ్ నాయక్, నరేంద్ర, రఘు, నరేష్ రెడ్డి, జ్ఞాన వర్ధన్ రెడ్డి, ప్రభాకర్,కాలే నాయక్, చత్రే నాయక్,కృష్ణ నాయక్ , పూల శ్రీని వాసులు, నాగేంద్ర ప్రసాద్,ఇలియాజ్, అష్రాఫ్ ,బావ, సౌకత్ అలీ, ఇర్ఫాన్, ఇందా తుల్లాఖాన్,మనోహర్ నాయుడు,గోపాల్ నాయుడు, ఈశ్వర్ నాయుడు,రమేష్, కమలాకర్, చంద్ర, గోవిందు నాయుడు తదితర సంఘ నాయ కులు రిలే నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించారు.

## జిపిఎస్ చట్టం అమలు ఉత్తర్వులు వాయిదా వేయడం పట్ల ఎస్టియు హర్షం..

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : దాదాపు నాలుగు లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల కు మేలు చేసే విధంగా జిపిఎస్ చట్టాన్ని వాయిదా వేయడం పట్ల ఎస్టియు నాయకులు హర్షం వ్యక్తం. జిపిఎస్ యాక్ట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాయిదా వేయడం పట్ల



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పుట్టపర్తి లోని ఎస్టియు జిల్లా కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ టి యు నాయకులతో భవిష్యత్ కార్యక్రమం చర్చించారు. అలాగే జిపిఎస్ ను పూర్తిగా రద్దుచేసి సిపిఎస్ రద్దు పై తగిన నిర్ణయం తీసుకొని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని, గత ఐదు సంవత్సరాలు ఉద్యోగుల పడిన బాధలకు ముగింపు పలకాలని, ఉద్యోగుల పట్ల తమ స్నేహ హస్తాన్ని మరోసారి చాటాలని, అలాగే ఉద్యోగులకు పి ఆర్ సి అమలు చేసే వరకూ తాత్కాలిక భృతిని 30% వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా కార్యదర్శిలు రవిచంద్ర రంగం నాయుడు, సంపత్ కుమార్ ,పుట్టపర్తి ,బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్,క్రిష్ణప్ప, వెంకటరమణ, హరిప్రసాద్ అనిల్ కుమార్, విజయ్ కుమార్, నరసింహమూర్తి పాల్గొన్నారు

## 20 నుండి 30 వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ల సందర్శన

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయి స్వామి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి హాస్టల్ల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి తెలిపారు. హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఆరవ తేదీన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర నాయకులు హరికృష్ణ, ఆనంద్, సమీర్, పవన్, నాని, మన్సూర్, శంకర్, ఇమ్రాన్, కార్తీక్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## కౌలుకు చేసే ప్రతి రైతు పంట సాగు హక్కు పత్రాలు పొందాలి

**– మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి**

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని రైతు సోదరులు సొంత పొల ము లేకుండా కౌలు కు తీసుకుని పంటలు సాగు చేసుకు నే యస్.సి,యస్.టి,బి.సి, ఓసి,రైతులకు వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులను సంప్రదించి పంట సాగు ధ్రువీకరణ హ క్కు పత్రాలు (సి.సి. ఆర్.సి), (కౌలు హక్కు పత్రాలు)పొందాలని మండల వ్యవసా య అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసా య అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఆశయా ల మేరకు ఉన్నతాధికారుల సూచనల ప్రకారం ఎన్.పి కుంట మండ లములో కౌలు రైతు లను గుర్తించి కౌలు కార్డులు ఇప్పించే దిశగా పని చేస్తున్నా మని తెలిపారు. కౌలుకు చేసుకునే ప్రతి రైతు కౌలు కార్డులు పొంది వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకాన్ని లబ్ధి పొందాలని సూచించారు. కౌలు కార్డు పొందిన రైతుకు 11 నెలల కాల వ్యవధి వరకు కాల పరిమితి ఉంటుందని తెలిపారు. ఈ కాల పరిమితి సమయంలో కౌలు కు తీసుకుని పంట సాగు చేసుకునే సమయంలో ఏవైనా ప్రకృతి విపత్తులు సంభవిం చినప్పుడు నేరుగా ఆర్థిక సహాయం, సబ్సిడీ లు గాని కౌలు రైతు లబ్ది పొందవచ్చు అన్నారు. పంట సాగు హక్కు చట్టం 2019 ప్రకారం ఎవరు దరఖాస్తు చేసుకోవాలి. ఎవరైతే గ్రామాల్లో సొంత భూమి లేకుండా భూ యజమానుల నుండి కౌలుకు తీసు కుని పొలములో పంట లు సాగు చేస్తారో అటు వంటి రైతులు గ్రామ వి ఆర్ ఓ ను మరియు గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ( సి సి ఆర్ సి) కౌలు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవా లన్నారు.

**పంట సాగు హక్కు పత్రాలు పొందుటకు కావాల్సిన పత్రాలు.**

కౌలు కార్డు కొరకు దరఖాస్తు చేసుకునే రైతులు తప్పనిసరి గా భూ యజమాని నుండి కౌలు కు ఇచ్చినట్లు ఒప్పంద ( అంగీకార) పత్రం ను పొందాలి. భూ యజమాని పట్టాదారు పాసుపు స్తకము జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ పత్రాలు కౌలు దారుడు తీసుకొని గ్రామ వి ఆర్ ఓ కు ఇవ్వాలన్నారు. పంట సాగు హక్కు పత్రం (సి సి ఆర్ సి) దరఖాస్తు ఫారం పైన భూ యజమాని సంతకం, కౌలుదారుని సంతకం కూడా ఉండాలి, కౌలు కు చేసుకునే రైతులు తమ ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇవ్వాల న్నారు.అలాగే బ్యాంకు ఖాతా(అక్కౌంట్) పాసు పుస్తకం జిరాక్స్ ఇవ్వాలు. కౌలు కు చేసుకునే రైతు పాస్ పోర్ట్ సైజ్ ఫొటో ఇవ్వాలి. భూ యజమానులు మీ సొంత భూమిని కౌలు కు ఇచ్చినప్పుడు నిరభ్యంతరంగా కౌలు రైతులకు కౌలు కార్డ్ లు పొందుటకు సహక రించాలని తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ పంట సాగు హక్కు చట్టం 2019 సెక్షన్ 5(%జ%)ప్రకారం 11 నెలల కాల పరిమితిలోపు పంట సాగు సమ యంలో నష్టం వాటిల్లే వాటికి మాత్రమే కౌలు రైతులబ్ది పొందగలడు అని గుర్తించాలి.అంతే తప్ప తదుపరి కౌలు రైతుకు మీ భూమి పైన ఎటువంటి భూ స్వాధీన హక్కు గాని,ఇతరత్రా అధికా రాలు ఉండవు అని భూ యజమానులు గ్రహించాలి అని కోరారు.

## కొట్నూర్‌లో ఇల్లు మధ్యనే విద్యుత్ స్తంభాలు..

**– పొంచి ఉన్న ప్రమాదాలు – నిరుపయోగంగా నూతన విద్యుస్తంభాలు – పట్టించుకోని అధికారులు**

హిందూపురం మేజర్ న్యూస్:–పై అధికారుల పర్యవేక్షణ లోపం కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్య కారణంగా ఇళ్ల మధ్యనే విద్యుత్ స్తంభాలు నెల కొన్న సంఘటన హిందూపూర్ మున్సిపల్ పరిధిలోని కొట్నూరు గ్రామంలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాల క్రితం కొట్నూరు గ్రామంలో బీసీ కాలనీ ఏర్పాటు చేశారు.విద్యుత్ సరఫరా కోసం ఇల్లు కాంపౌండ్ వాల్ మధ్య ఓ ప్రధాన రహదారిలో ఎల్ టి లైన్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొన్ని ఇల్లు పై భాగంలో విద్యుత్ వైర్లు ,ఇల్లు కింది భాగాన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని ఇల్లు ముఖద్వారానే విద్యుత్ స్తంభాలు ఉండడంతో ఏ సమయానికి ఏమి జరుగునో నని బిక్కుబిక్కుమంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే మరింత భయాందోళనకు గురికావాల్సి వస్తుందని ఇప్పటికే కొంతమంది విద్యుత్ ప్రమాదానికి గురై న సంఘటనలు కూడా ఉన్నాయని కాలనీవాసులు పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా నివాస ప్రాంతాల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండడంతో ప్రమాదాల పొంచి ఉన్నాయని సంబంధిత అధికారులకు





పాలకులకు చెప్పినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు సునీతమ్మ, గంగమ్మ, నాగ రత్న , నారాయణప్ప సోములు ఆరోపించారు, ఇల్లు మధ్యన విద్యుత్ స్తంభాలు ఉండడంతోపాటు దాదాపు 30 ఏళ్లు పైన విద్యుత్ వైర్లు ఉండడంతో ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇదిలా ఉండగా వైసీపీ ప్రభుత్వంలో గత కొన్ని నెలల క్రితం అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో నూతనంగా విద్యుత్ లైన్( ఎల్ టి లైన్) ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తూ నూతన లైన్ ఏర్పాటు కోసం సిమెంట్ విద్యుత్ స్తంభాలు గ్రామానికి తీసుకొచ్చి వాటిని ఓ మూలన పడేశారు. ఇప్పటివరకు నూతనంగా ఎల్‌టి లైన్ ఏర్పాటు చేయకపోవడంతో సిమెంటు స్తంభాలు నిరుపయోగంగా మారాయి, ఇప్పటికైనా అధికారుల స్పందించి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి ప్రమాదాల నుండి ప్రజలను రక్షించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్ కోసం దివ్యాంగ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్‌ల కోసం 2024–25 విద్యా సంవత్సరానికి దివ్యాంగ విద్యార్థులు 9, 10వ తరగతి, ఆపై ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్ర, వయోవృద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు యస్. అబ్దుల్ రసూల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్‌ల కోసం ప్రీమెట్రిక్ 9, 10వ తరగతి దివ్యాంగ విద్యార్థులు (నూతన, రెగ్యులర్ ) విద్యార్థులు ఆగస్టు 31 లోపు, పోస్టుమెట్రిక్ దివ్యాంగ విద్యార్థులు అక్టోబర్ 31 లోపు డబ్ల్యూ.డబ్ల్యూ. డబ్ల్యూ.స్కాలర్‌షిప్స్.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## చెట్లే జగతికి మూలాధారం...

**– శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్...**

**– మొక్కలు నాటి విద్యార్థులను చైతన్యపరిచిన ఏజీఎం సుబ్బారెడ్డి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : చెట్లే జగతికి మూలాధారం అని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కమ్మ భవన్ శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటీఎం సుబ్బారెడ్డి మొక్కలను నాటి భావితరాలకు ప్రకృతి వైపరీత్యాలు కలగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లు అందజేశారు. కార్యక్రమంలో ఏజియం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ విశ్వనాథ్, కో ఆర్డి నేటర్ రాధాకృష్ణ, డీన్ లు రిషి బాల, ముత్యాలన్న, టెన్త్ ఇంచార్జ్ సతీష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్య వైద్యాధికారి



పరిగి, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసి డైలీ వారి ఓపి రికార్డులను, సిబ్బంది సమయ పాలనను పరిశీలిం చారు. అనంతరం శ్రీరంగారాజులపల్లికి చెందిన అశోక్ కుమార్, శ్రావణి దంపతులకు అనంతపు రంలో కవల పిల్లలు జన్మించారు. నాలుగు రోజుల క్రితం తల్లికి డెంగ్యూ జ్వరం నిర్ధారణ కావటంతో పై అధికారుల ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా ఆరోగ్య విద్యాధికారి డాక్టర్ పిఎస్ మంజువాణి కేసు వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రజలకు డెంగ్యూ జ్వరల పట్ల అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఈఓఆర్డితో పరిసర ముల పరిశుభ్రత పై చర్చించి కలెక్టర్ ఆదేశాల మేరకు సాధ్యమైనంత వరకు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. గ్రామంలోని ప్రజలకు డెంగ్యూ జ్వరం వ్యాప్తి ఏడిస్ లార్వాల గుర్తించి పరవేయటం పరిసరములలో నీరు నీలువ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని దోమతెర లు తప్పకుండా వాడాలని తెలియజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యఅధికారులు , సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రజాఆరోగ్య పరిరక్షణర్థం అందరు సమిష్టిగా పని చేయాలనీ సూచించారు. అన్ని గదులను పరిశీలించి రోగులకు ఏ విధమైన ఆరోగ్య సమస్యలు వచ్చినా మీకు మీకంటూ మేయున్నాం అనే నమ్మకన్ని కలిగించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో జేసీబీ ద్వారా పరిశుభ్రత చర్యలపట్ల వైద్యాధికారులను , సిబ్బందిని అభినదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధుర్య, డాక్టర్ స్వరూప రెడ్డి, డా నవీన్ డా, జుబేర్, పంటి వైద్యులు డాక్టర్ కోరే మోహన్, సిహెచ్ఓ వనప్ప, మలేరియా సబ్ యూనిట్ అధికారి శివన్న, పర్యవేక్షకులు గంగాధర్, టెక్నీషియన్ నాగభూషణ, ఫార్మసిస్ట్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బాస్కెట్‌బాల్ టీంలో కే.ద్వారకనాథ్ రెడ్డి

# ఎంపికవడం జిల్లాకు గర్వకారణం

**– జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్ : భారత్ బాస్కెట్ బాల్ టీంలో అనంతపురం నగరానికి చెందిన కే.ద్వారకనాథ్ రెడ్డి ఎంపికవడం జిల్లాకు గర్వకారణ మని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. భారత్ బాస్కెట్ బాల్ టీంలో జిల్లాకు చెందిన కే.ద్వారకనాథ్ రెడ్డి ఎంపికకాగా, బాస్కెట్ బాల్ క్రీడాకారుడు మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని ద్వారకానగర్ కు చెందిన కే.ద్వారకనాథ్ రెడ్డి అండర్- 18లో భారత్ బాస్కెట్ బాల్ టీంకి ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు కే.ద్వారకనాథ్ రెడ్డి తండ్రి ద్వారాక హరినాథరెడ్డి మాట్లాడుతూ శ్రీలంకలోని కొలంబోలో జూలై 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగిన అండర్ -18 లో ఏషియన్ బాస్కెట్ బాల్ ఛాంపియ న్షిప్ (ఏబిసి)లో భారత్ తరపున కే.ద్వారకనాథ్ రెడ్డి గెలుపు పొందడం జరిగిందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ (ఎఫ్.ఐ.బి.ఏ) ఆధ్వర్యంలో మాల్దీవులులో ని అమెన్జార్డెన్ నగరంలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే పోటీలలో అండర్- 18లో భారత్ బాస్కెట్ బాల్ టీంకి తన కుమారుడు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి మధ్యప్రదేశ్ లోని ఇండోర్లో జరిగే శిక్షణ క్యాంపులో పాల్గొననున్నట్లు తెలిపారు. తన కుమారుడు కే.ద్వారకనాథ్ రెడ్డి బెంగళూరులోని జైన్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడని, భారత్ బాస్కెట్ బాల్ టీంకి ఎంపిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ తన కుమారుడిని అభినందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డిఓ షఫీ, బాస్కెట్ బాల్ కోచ్ ఎల్.వంశీ రెడ్డి, తల్లి చంద్రిక, సోదరి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వండి - ఎమ్మెల్యే

**– పుట్లూరు మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శ్రావణి శ్రీ**




**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం లోని పుట్లూరు మండలపరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ అధికారులకు సూచించారు. మంగళవారం ఆమె పుట్లూరు మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. గ్రామాల్లో తాగునీరు, పారిశు ధ్యం, వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి పంచాయితీ మండలాధికారులు తక్షణ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల న్నారు. అధికారులు కార్యాలయాల కే పరిమితం కాకుండా గ్రామాలకు వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తెదేపా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని రాబోయే రోజుల్లో నెరవేరుస్తామని నియోజకవర్గంలో మంచి పరిపాలన అందిస్తానని ఆమె తెలిపారు.

## సత్య సాయిజిల్లాకు మాధవరెడ్డి సేవలు మరువలేనివి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా కు రెండవ ఎస్పీగా విచ్చేసి అనతి కాలంలోనే జిల్లాకు పోలీస్ సిబ్బందిపై ఎంతో మంచి అభిప్రాయం వచ్చే విధంగా వ్యవహరించిన ఆయన తీరు,చేసిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఇటీవల మన్యం జిల్లా పార్వతీపురం ఎస్పీగా బదిలీపై వెళుతున్న తరుణంలో ఆయనను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాదపూ ర్వకంగా కలిసి వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జిల్లాకు మీరు చేసిన సేవలు మరువలేనివని, పార్టీలకు అతీతంగా ఎలాంటి సమస్య ఎదురైనా, ఎంతో సులువుగా పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకొని, జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సైతం వృత్తిపరంగా ఎంతో ప్రోత్సహించి వారి మండలాలను సైతం పొందిన మంచి వ్యక్తి మాధవరెడ్డి అనీ ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి తో పాటు తెలుగుదేశం నాయకులు శ్రీరామిరెడ్డి, పుల్లప్ప తదితరులు ఉన్నారు.



జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర, మడకశిర టౌన్,
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ

## సైకో సంస్కృతికి కారణం గత ప్రభుత్వమే..

**-ఎమ్మెల్యే శ్రావణిశ్రీ**

**– బాలిక కుటుంబానికి భరోసా**

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం అత్యాచారయత్నానికి గురైన బాలిక కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి, సైకో సంస్కృతికి ప్రధాన కారణం గత వైస్సార్సీపీ ప్రభుత్వం అని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. బాలిక కుటుంబానికి మనో ధైర్యాన్ని నింపి, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

**చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం,**

తప్పు చేస్తే ఎవరిని వదిలిపెట్టాము. రాష్ట్రంలో దళిత మహిళలు దళిత విద్యార్థుల పైనే కాకుండా, ఇలాంటి అత్యాచార ఘటనలు చాలానే జరిగాయన్నారు. ఆకతాయి చేష్టలకు బలవుతున్నారన్నారు. నిందితుడు పట్ల పోలీసులు అవలంబించిన తీరు హర్షించదగ్గదన్నారు.

**దిశా చట్టంతో దశనే మార్చేశారు..**

దిశా పేరుకు మాత్రమే పోలీస్ వ్యవస్థని దిశా చట్టంతో మాయని మచ్చల చేశారన్నారు.. నిరుపేద, దళిత మహిళలకు పనికిరాని చట్టాన్ని గత ప్రభుత్వం తెచ్చిందని, దిశా చట్టం వల్ల కనీస గౌరవం కూడా డిపార్ట్మెంట్ కు కలగకుండా చేసిందన్నారు.



## వృద్ధులకు భోజనం ప్యాకెట్లు అందజేత



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రజాబలం బహుజన విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ చందు నాయక్ ఆదేశాల మేరకు బహుజన విద్యార్థి సంఘం రాయదుర్గం నియోజకవ ర్గం అధ్యక్షులు నాగమూర్తి నాయక్ మంగళవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సమీప ప్రాంతాల్లోని వృద్ధులకు భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ సం దర్భంగా నాగమూర్తి నాయక మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్నవారికి సాధ్యమైనంతవరకు సహాయం అందించి సంతోషం పంచడమే ప్రజాబలం బహుజన విద్యార్థి సంఘం బాధ్యత అని పేర్కొన్నారు.

## జనసేన ప్రజా ప్రతినిధులను కలిసిన జనసేన నగర కార్యదర్శులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన జనసేన పార్టీ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధుల సన్మానం కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుండి పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం నగర కార్యదర్శులు లాల్ స్వామి, వల్లంశెట్టి రమణలు పలువురు జనసేన ప్రజా ప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ ఉదయ్ తదితర ప్రజాప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇద్దరు ఎస్సీ ఎమ్మెల్యేలకు త్వరలోనే ఘన సన్మానం

### - ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటీ నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంత జిల్లాలో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలైన శింగనమల, మడకశిరల నుండి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన బండారు శ్రావణి, ఎంఎస్ రాజులకు త్వరలోనే జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ,ఎస్టీ అఖిల పక్ష కమిటి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఎన్‌జీవో హెమ్‌లో బీసీఆర్ దాస్ అధ్యక్షతన అఖిల పక్ష కమిటి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దాదాపు 24 సంఘాల ఎస్సీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని దళితుల సమస్యలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, శాసన సభలో ప్రస్తావించి అండగా నిలవాలని కోరారు. త్వరలోనే జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్ ఆవరణంలో ఎస్సీ సంఘాలు, ఎస్సీ ప్రజలందరూ ఇద్దరు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించుకుని గౌరవించుకోవాలని ఏకగ్రీవంగా సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మాదిగ మహాశక్తి నాయకులు నారాయణ స్వామి -టిడిపి ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బంగి నాగ, ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దాసిగానిపల్లి కుళ్లాయప్ప, ఎస్సీ,ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెలచెరువు మల్లి, ఎస్సీ,ఎస్టీ ఫోరం అధ్యక్షులు యల్లన్న, జైభీమ్ భారత్ రాష్ట్ర కార్యదర్శి బీకెఎస్ ఆనంద్, వీసీకె పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు , ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రమణ, బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు అంజి, ఎరుకల హక్కుల పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు గజరాంపల్లి గోవింద్, చిరంజీవి, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి రామంజి, నాయకులు మర్రూర్ చిన్న , అంజి , సదాశివ నగర్ మున్న , కురుగుంట రాము , సుంకన్న , సుబ్బారాయుడు ,సిన , రాయుడు,శివరాం కృష్ణ , సంపత్, రంజిత్ నాయక్ , జయ నాయక్,ఉద్యోగులు రమేష్ , వెంకటేష్ , సూర్య నారాయణ , గంగన్న , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్‌ను రద్దు చేయాలనడం దుర్మార్గం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ ప్రజలకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్‌ను రద్దు చేయాలని కడప జిల్లాకు చెందిన ఓసి సంఘం అధ్యక్షులు కందుకూరి సుబ్బారెడ్డి డిమాండ్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి హెచ్.అక్కులప్ప మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అట్రాసిటి యాక్ట్‌ను ఉపయోగించుకొని అగ్రకులాల వారు దళితులను అడ్డం పెట్టుకొని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం యాక్ట్‌ను ఏకంగా రద్దు చేయమని డిమాండ్ చేయడాన్ని వెంటనే విరమించుకోవాలని, లేని పక్షంలో భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# ఇంకెన్ని రోజులు అవినీతిపై విచారణ?

- నల్లమాడ పోస్ట్ ఆఫీస్‌లో జరిగిన అవినీతిపై ముగింపు ఉందా ? లేదా?
- డబ్బులు వాపసు ఇస్తామని నిత్యం తిప్పుకుంటున్నారని లబ్ధిదారుల ఆవేదన
- ఎంత అవినీతి జరిగిందో బహిర్గతం చేయని అధికారులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ శాఖలో తపాలా కార్యాలయం లో డబ్బులు దాచు కుంటే ఎలాంటి డోకా ఉండదన్న భావనతో ఖాతాలు తెరిచి పైసా పైసా కూడాబెట్టుకుని పోగు చేసుకున్న సొ మ్మును నల్లమాడ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చేతివాటిని ప్రదర్శించి ప్రజలకు మోసం చేశాడంటూ ఖాతాదా రులు గత కొన్ని రోజు లుగా తపాలా కార్యా లయం చుట్టూ తిరిగి ప్రదక్షిణలు చేస్తు న్నారు. తమ సొమ్ము ఉందో లేదో అన్న సందిగ్ధంలో పడి నమ్మి ఆ శాఖకు సంబం ధించిన అధికారులకు ఖాతాలకు సంబంధిం చిన పాసు పుస్తకాలను ఇవ్వడం జరిగిందని అయితే పాసుపు స్తకాలు తీసుకున్న అధికారులు రేపు మా పు అంటూ కాలయా పన చేస్తున్నారని ఖాతాదారులు మండి పడుతున్నారు. ఇదిలా ఉండగా విచా రణ పేరుతో ఖాతాదారులు మోసం చేయడా నికి తపాల శాఖకు సంబం ధించిన పాసుపు స్తకా లు తీసుకొని ఖాతా దారులే డబ్బులు డ్రా చేసినట్లు చూపుతారని ఖాతాదారులు వాపో తున్న విధానం కొనసా గుతోంది. సోమవారమే తపాలా శాఖలకు సంబంధిం చిన ఖాతా దారుల నగదు మొత్తా లను చెల్లిస్తామని కదిరి డివిజన్ తపాలా శాఖ అధికారిని ఖాతాదా రులు పేర్కొన్నారని, ఆ అధికారిని సోమ వారం రాకపోవడంపై మంగళవారం తపాలా శాఖ కార్యాలయం ముందు ఆందోళన దిగడం జరిగింది. ఆం దోళన చేస్తున్న తెలుసుకున్న విష యాన్ని కదిరి డివిజన్ శాఖ సంబంధించిన అధికారిని ప్రజలకు జవాబు దారి తన ఉండాల్సింది పోయి ఖాతాదారులు పై మండిపడడం వంతు అయింది. అయితే ఖాతాదారులు తమ డబ్బులు ఎప్పటి లోగా చెల్లిస్తారు? కచ్చితంగా చెప్పాలని డివిజనల్ అధికారిని





నిలదీశారు. ప్రజల అధిక సంఖ్యలో తపాలా కార్యాల యానికి రావడంతో చేసేది లేక పోలీసులకు సమాచారం అందించి తలుపులు వేసుకొని లోపలికి వెళ్ళి వెళ్లిపోయారు. అయినా ఖాతాదా రులు ససేమేరా అనడంతో చేసేది లేక ఉన్నతాధికారులు వస్తున్నారని, అందరూ సమన్వయం పాటిం చాలని మీ డబ్బులు కచ్చితంగా ఇప్పించేం దుకు కృషి చేస్తామని పోలీసుల సమక్షంలో ఆమె ఖాతాదారులకు తెలియజేయడం జరిగింది. మీడియా ప్రతినిధులు వెళ్లిన వారి పైన కూడా అస హనం వ్యక్తం చేయడం అధికారిని వం తుగా మారింది. అవినీతి చేసిన సొమ్మును ఎప్పటి లోగ రాబడతారు? ఎంత కాల్ చేశారని చేశారని వివరాలను ఇప్పటికి కూ డా బహిర్గతం చేయకపోవడం ఆ శాఖ అధికారుల వైప ల్యమైన ఖాతాదా రులు పేర్కొంటు న్నారు. నల్లమాడ గ్రామానికి చెందిన ఓ బిరెడ్డి సంబంధించిన ఖాతాలో రూ. 1.20 లక్షలు స్వాహా చేసి నట్లు తెలిపా రు. అదే విధంగా ఓ వృద్ధురాలు తమ మనవరాలు పెళ్ళి కోసం పోస్ట్ ఆఫీస్ లో ప్రతినెల తనకు వచ్చే పెన్షన్లు దాచుకోవడం జరిగిం దని, పెళ్లి నిశ్చయ మైందని దాచుకున్న డబ్బులు తీసుకోద్దా మని పోస్ట్ ఆఫీస్ కి వెళితే అక్కడ అవినీతి జరిగిందని దాచుకున్న సొమ్ము బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ స్వాహా చేశా డని తెలుసుకొని తమ గోడు వెల్లబోసుకుంది. టోపీ సాబ్ సాబ్ వ్యక్తి సంబంధించిన నగదు సైతం స్వాహా చేశాడని ఆరోపించారు. అదే విధంగా అబ్బాస్ ఖాన్ తన భార్య పేరు మీద ప్రతినెల పదివేల రూపాయలు నగదు జమ చేశామని ఈ మొత్తాలను కూడా బ్రాంచ్ పోస్ట్మాస్టర్ స్వాహా చేసాడని ఆరోపించారు. ఇదిలా ఉండగా హిందూపురం కదిరి ఏరియా కు సంబంధించిన అధికారుల వైపల్యమే ప్రధాన కారణమని ప్రజల ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి ఖాతాదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## దళిత అధికారి సునీల్‌కుమార్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### - అంబేద్కర్ విగ్రహం ఎదుట మాలమహానాడు నిరసన



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దళిత ఐపీఎస్ అధికారి సునీల్‌కుమర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఏపీ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు యం.ఓబులేసు ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దళిత రత్నం యం.ఓబిలేసు మాట్లాడుతూ దళిత ఐపీఎస్ అధికారి పై మరో దళిత అధికారిచేత మూడు సంవత్సరాలు తరువాత ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేయించడం దుర్మార్గమన్నారు. మాజీ ఎంపీ రఘురామకృష్ణ రాజు కక్ష్యకట్టి ఐపీఎస్ సునీల్‌కుమర్‌పై ఒకసారి ఉన్నత న్యాయస్థానం విచారించిన తరువాత కూడా కక్షకట్టి ఎఫ్ఐఆర్ కట్టడం దుర్మార్గమన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వానికి లోబడి ప్రభుత్వ అధికారులు పనిచేయడం సర్వసాధారణమన్నారు. దళిత సామాజిక వర్గాన్ని అణిచివేయాలని చూస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ శాంతిపై ఆమె మాజీ భర్త ప్రెస్‌మీట్ ద్వారా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డితో అక్రమ సంబంధం అంటగట్టడం దారుణమన్నారు. 2016లో మ్యూచవల్ డైవర్స్ తరువాత శాంతిని తండ్రి వయస్సు సమానమున్న విజయసాయిరెడ్డితో అక్రమ సంబంధం ఉందని అసత్య ప్రచారాలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో మాలమహానాడు నాయకులు గంగాధరప్ప, శివలింగమూర్తి, కుళ్లాయప్ప, తిమ్మరాజు, రాము, శ్రీనివాసులు, విజయ్, పవన్, షాభాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ జీఎల్ఐసి సమస్యలు పరిష్కరించాలి...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీ జి ఎల్ ఐ సి సమస్యలు పరిష్కరించాలని ఎస్ టి యు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఎస్టీయూ తరపున వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజి నేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్ లు సుగుమంచి సురేష్ బాబు, ఫణి భూషణ్, జిల్లా నాయకులు పరమేశ్వర రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు కరణం చంద్ర శేఖర్ స్వామి, నగర అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్,నాయకులు రాజన్న, కృష్ణమూర్తి నాయుడు,రమేష్, గంగాధర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో తహశీల్దార్ సేవలు శభాష్..

## – తాడిపత్రి తహశీల్దార్ ఆంజనేయులుకు ఘన సన్మానం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి తహశీల్దార్ ఆంజనేయులు ను తాడిపత్రి స్వతంత్ర ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం రెవెన్యూ భవన్ లో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్ ఆంజనేయులు కి వారి సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి మేమేంటోను బహుకరించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి నల్లని రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం గడచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలు చెదురుముదురు ఘటనలు మినహాయించి మిగతా అన్ని రకాలుగా దిగ్విజయంగా, విజయవంతంగా నిర్వహించిన తహశీల్దార్ ఆంజనేయులుకి హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు.

తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ పోటీ చేసిన అభ్యర్థులు అయిన మీ అందరి సహాయ సహకారాలు మరియు నా సహచర ఉద్యోగుల సమన్వయము వల్లనే నేను సమర్థవంతంగా నా విధినిర్వహణ చేయగలిగాను అని అన్నారు. తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్యంగా జరిగిన ఎన్నికల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి సమస్యలు ఎదుర్కోవడంలో ముఖ్య పాత్ర పోషించడం జరిగిందన్నారు. తనకు కూడా ఐదు రకాల ఎన్నికల బాధ్యతలు అధికారులు అప్పగించడం జరిగిందన్నారు. వీటన్నిటిని నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల సమస్యలు ఎదుర్కోవడంతో చాలా అనుభవాలు నేర్చుకోవడం జరిగిందన్నారు. మొత్తానికి తాడిపత్రి ఎన్నికలు విజయవంతం కావడం అంటే ఎంతో సాహసం చేయడమే అన్నారు. అలాగే స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి లు కూడా ఎలాంటి అల్లర్లు కు పాల్పడకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించడం చాలా సంతోషకరమన్నారు. ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు చట్ట ప్రకారంగా ఎన్నికల విధులు నిర్వర్తించడం జరిగిందన్నారు. చివరగా నాపై ఎన్ని ఆరోపణలు చేసిన ఎన్నికల సమయంలో నేను పడ్డ శ్రమను నా పై ఉన్నత అధికారులు గుర్తించారు అదే నాకు వంద శాతం ఫలితం అన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటి చేసిన అభ్యర్థులు జై భారత్ పార్టీ పాలూరు నీలకంఠ చారి,స్వతంత్ర అభ్యర్థి ఆకుల నాగరాజు, బహుజన సమాజ్ పార్టీ గండికోట నాగసుబ్బరాయుడు, మిగతా పార్టీల అభ్యర్థులు , డాకరాజు ,వీర నాగరాజు, రిసింగప్పా, రామ్ బైపి రెడ్డి, గుజ్జల నాగిరెడ్డి, మహబూబ్ బాషా, సాయినాథ్, నల్లాని రమేష్ మరియు డిప్యూటీ తాసిల్దార్లు ఆర్ ఐలు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ,గ్రామ రెవెన్యూ అధికారులు, ,తహశీ ల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.